


## 'నీట్' అవకతవకలపై స్పందించరా?


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 12 జూన్, 2024 | పేజీలు : 05


# ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత

## నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు న్యాయం జరిగేనా..!?
## విద్యార్థుల ప్రాథమిక హక్కుపై గత ప్రభుత్వాల నిర్లక్ష్యం...

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** మద్యం ఆరోగ్యానికి హాని కరం.. అంటున్నా తెలంగాణ రాష్ట్రంలో ఏరులై పారుతుంటే ''నేటి బాలలే రేపటి పౌరులు'' అనుకుంటున్న విధ్యార్థుల జీవితానికి దారి, వ్యక్తి వికాసానికి వెలుగులు నింపే చదువును అందించడంలో ప్రభుత్వాలు నిర్లక్షం వహిస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థుల విద్యావిధానం అగమ్యగోచరంగా ఉందని విద్యార్థుల తల్లదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్న ఉపాధ్యాయుల్లో బోధనేతర పనులకే సమయం సరిపోవడం లేదని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తుంటే. మరి కొందరు ఉపాధ్యాయులపైనే అధిక బారం పడుతోందని మిగిత ఉపాధ్యాయులు వాపోతున్నారు. మొత్తం మీద విద్యావ్యవస్థలో అనేక ఇబ్బందులు తలేత్తుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో నిరుపెద విద్యార్థుల చదువులు ప్రశ్నార్థకంగా మారాయి. సిద్దిపేట జిల్లాలోని ఉమ్మడి మద్దూరు ధూల్మిట్ట మండలాలలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఫుల్‌గా ఉన్నా ఉపాధ్యాయుల కొరత వేధిస్తోందని విధ్యార్థుల తల్లితడ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ప్రాథమిక విధ్యను ప్రభుత్వం మరింత నిర్లక్ష్యం చెస్తోంది. పాఠశాలల్లో సకల సదుపాయాలు కల్పస్తున్నట్లు ప్రభుత్వం పదేపదే చెబుతున్నా విద్యార్థులకు విధ్యను బోదించాల్సిన గురువులను మాత్రం మరచిపోతోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత రెండు మూడు సంవత్సరం ఇదేవిదంగా సమస్యలు ఉన్నా కనీసం విద్యావాలంటరీలను నియమించని గత రాష్ట్ర ప్రభుత్వంలో విధ్యార్థులు తీర్వంగా నష్టపోయారు. ప్రస్థుత ప్రభుత్వంలోని 202425 ఆర్థిక విధ్యాసంవత్సరం ప్రారంభంలోనైనా ఆ దిశగా చర్యలను చేపట్టాలని విధ్యావేత్తలు విధ్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు. గత ఆర్థిక సంవత్సరం మినహా ఇస్తే, ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు సరైయిన విద్యాబోధన లేక 2,3, తరగతుల నుండి వచ్చిన విధ్యార్థులు నేడు 6,7 తరగతుల చేరుకున్నారు. విద్యార్థుల చదువులు కనీసం 2వ తరగతి స్టాండడ్‌లో కూడ లేక పోవడం తమను తీవ్రంగా వేదిస్తోన్న పరిస్థితి అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శం అని చెప్పకున్న తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వం విధ్యార్థులకు అందించాల్సిన విధ్యను, ఉపాధ్యాయుల సౌకర్యాలను కల్పించలేక పోయారని, ఇది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడమేనని విధ్యార్థి, ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండున్నర సంవత్సరాలుగా కరోనా మహమ్మారితో ప్రత్యక్ష తరగతులకు దూరమైన విద్యార్థులకు అనంతరం తెరుచుకున్న పాఠశాలల్లో ఉపాద్యాయుల కొరతతో విద్యావిదానంలో విద్యార్థులు మరింత వెనుకబడిపోయారన్నారు. ఇందుకోసం ప్రత్యామ్నాయ చర్యలు (విద్యావాలంటరీ వ్యవస్థను) కూడ చూపకపోవడంతో విద్యార్థుల చదువులు మరింత దుర్భరస్థితికి చేరాయని, బంగారు తెలంగాణలో విధ్యార్థుల ప్రాథమిక హక్కును ప్రభుత్వాలు నిర్లక్షం చేస్తూ వారి బంగారు భవిషత్‌పై నీలినీడలను తీసుకవస్తుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విదార్థులకు న్యాయం చేయాలని కనీసం నేటి 202425 ఆర్థిక సంవత్సరంలో విద్యావాలంటరీలను నియమించి, త్వరగా పూర్తిస్థాయి ఉపాధ్యాయుల కోసం చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లదండ్రులు, విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

**పేరెంట్స్ కమీటీలు**

ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యార్థులు సౌకర్యాలను, పాఠవాల బాగోగులు చుసుకోవడానాకి ఎర్పాటైన అమ్మ ఆదర్శ పాఠశాలల పేరెంట్స్ కమీటీలలోని చైర్మన్‌లలో కనీసం వారి పిల్లలు కూడ అందులో ప్రస్థుతం చదవడం లేదని, అయిన వారినే చైర్మన్‌డ్లలా, పాలకవర్గంగా కొనసాగడంతో, పాఠశాల పరిస్థితులపై నిర్లక్ష్యం కొట్టోచినట్లుగా కనబడుతోందని, పలువురు ఉపాధ్యాయులు, విధ్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై కూడ ప్రభుత్వం దృష్టిపెట్టాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి వైన్స్ షాపులల్లో స్టాక్ పూర్తి కాకముందే ముదుబాటిళ్లను సప్లై చేసే ప్రభుత్వాలు అవసరం లేకున్నా కోట్లు కర్చుపెట్టి ప్రేత్యేక సలహాదారుల పేరిట దొచిపెడుతున్న ప్రభుత్వాలు అనేక సంక్షేమాల పేరిట కర్చుచేసే దానిలో కొంత భాగం విధ్యావ్యవస్థకు అందులో ముఖ్యంగా విధ్యను బోదించే ఉపాధ్యాయులకు కర్చుచేస్తూ, పేద మధ్యతరగతి కుటుంబాల విధ్యార్థులకు కర్చు చేయాలని డిమాండ్ చేసున్నారు. విధ్యాశాఖలో అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులు పొస్టులను నియమించాలని కోరుతున్నారు.

## హుస్నాబాద్‌లో బిసి గురుకుల కళాశాలకు సొంత భవనం కేటాయించాలి

### ఎఐఎస్ఎఫ్ డిమాండ్



**ప్రజాపక్షం / సిద్ది-పేట ప్రతినిధి :** హుస్నాబాద్‌లోని పోతారంలో మహాత్మా జ్యోతిరావు ఫూలే బాలికల పాఠశాల/కళాశాలకు సొంత భవనాన్ని కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.గత ఆరు సంవత్సరాలుగా అద్దె భవనంలో కొనసాగుతుందని సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.గత సంవత్సరం పాఠశాలను కళాశాలగా మారినప్పటికి సరిపడ గదులు లేక పోవడంతో సిద్దిపేట జిల్లా వర్గల్‌కు అనుసందానం చేశారని విద్యార్థుల అడ్మిషన్లను ఇక్కడ చేర్చుకొని హాస్టల్ వసతి కోసం వర్గల్ పంపిస్తున్నారని అన్నారు.అద్దె భవనం గదులు సరిపోకపోవడం వల్లే ఇలా జరిగిందని ఆయన అన్నారు.ఇప్పటికైనా స్థానిక ఎంఎల్ఏ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి స్వంత భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# రైతులు మేలైన విత్తనాలనే ఎంచుకోవాలి



జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** రైతులు మేలైన విత్తనాలనే ఎంపిక చేసుకోవాలని , సాగు పద్దతులపై ఎప్పటికప్పుడు వ్యవసాణ అధికారుల ద్వారా తెలుసుకోవాలని,నూతన పద్దతులలో పంట సాగు చెయ్యాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రైతులను కోరారు. మంగళవారం హన్మకొండ మండలం పలివేల్పుల గ్రామంలో రైతు వేదిక నుండి రైతులు ఉద్దేశించి మాట్లాడుతూ రైతు నేస్తం కార్యక్రమ ఉద్దేశ్యాలను, క్షేత్ర స్థాయిలో రైతుల అనుభవాలను, ప్రత్యక్షంగా హాజరైన రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు గ్రామాలలో రైతులకు అందుబాటులో ఉండి సలహాలు ఇవ్వాలని సూచించారు. రైతు నేస్తం దృశ్య శ్రవణ మాధ్యమంలో హదరాబాద్ నుండి వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, వ్యవసాయ విశ్వవిద్యాలయం,రాజేంద్ర నగర్ నుండి వ్యలవసాయ శాస్త్ర వేత్తలు,వ్యవసాయ శాఖ కమిషనరేట్ నుండి సంచాలకులు గోపి, వరంగల్ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి శాస్త్రవేత్తలైన ప్రశాంత్ హాజరయ్యారు.ముఖ్యంగ కార్యక్రమంలో అధిక సాంద్రతలో పత్తి పంట సాగు గూర్చి సలహాలు అందిస్తూ రైతులతో నేరుగా ఇతర రైతులకు అవగాహన కల్పించారు.సేంద్రీయ వ్యవసాయంపై పద్మశ్రీ చింతల వెంకట్ రెడ్డి తమ అనుభవాలను రైతులకు నేరుగా వివరిస్తూ చీడపీడలను తట్టుకునే పలు రకాల ద్రావణాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు సరైన విత్తనాలు కొనుగోలు చేయాలని, అన్ని రకాల విత్తనాలు లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయని, విత్తన కొరత లేదని అన్నారు. ఈ రైతు నేస్తం కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవిందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# టిబి నిర్ధారణకు మెడికల్ క్యాంపు




జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** టిబి వ్యాధి నివారణఖు జనాభా ఎక్కువగా ఉన్న ఏరియాలో మెడికల్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో జిల్లా టీబి కంట్రోల్ కమిటి సభ్యులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబి వ్యాది నిర్ధారణకు జనాబా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి మెడికల్ క్యాంపు నిర్వహించాలని నోటిఫికేషన్ పెంచడానికి జిల్లాలో ముఖ్యంగా వలునరెబుల్ పాపులేషన్ ఉన్న ఏరియాలో మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు. హైడినోఫ్టట్ ఇండస్ట్రీయల్ ప్రాంతాల్లో రిగ్యులర్‌గా టిబి స్క్రీనింగ్ మెడికల క్యాంప్ కండక్ట్ చేయాలని ప్రైవేటు ఆసుపత్రుల నుండి ఏ ఒక్క టీబి కేసు మిస్ కాకుండా గుర్తించాలన్నారు.సెల్ఫ్ హెల్ప్ మహిళా గ్రూపుల సమావేశంలో టీబి వ్యాది ని గూర్చి రెగ్యులర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. టీబి పెపెంట్స్ కు ఇబ్బంది లేకుండా టీబి మందులు ఆశా వర్కర్స్ ద్వారా టీబి పేషంట్స్ ఇంటి వద్దకే పంపే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్‌జిఓ సంస్థలు రెగ్యులర్ గా xray క్యాంప్ నిర్వహించాలని ప్రైవేట్ హస్పిటల్ నుండి టీబి అనుమనీతుల సాంపిల్స్ టెస్టింగ్ డిఎంసి లకు తరలించాలని ఆదేశించారు. ఈ సమావేవానికి జిల్లా వైద్యధికారి డా. జి గాయిత్రి దేవి డిసి హెచ్ ఓ డా సంగారెడ్డి, డిటీసిఓ డా. జి రాజేశ్వరి డిఐఓ డా శశాంక్ దేప్పాండే మెడికల్ కళాశాల హస్పీటల్ సూపరెంటెండెంట్ అనిల్ కుమార్ గవర్నమెంట్ ,ప్రైవేట్ మెడికల్ కాలేజ్, ప్రొఫెసర్ ఐఎంఎ మంజీర ప్రెసిడెంట్ డా. ఉష కిరణ్ ఐఏపి ప్రెసిడెంట్ డా చక్రపాణి డిప్యూటీ జడ్పీ సిఈఓ జానకిరెడ్డి డిఆర్‌డిఏ ఏపిడి ఐఆర్‌సిఎస్ చైర్ పర్సన్ వనజ రెడ్డి టీవి అలెర్ట్ ఎన్‌జిఓ సభ్యులు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** వర్షాకాలం మొదలైన నేపద్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన అన్నారు.వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మండల పరిధిలోని ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వర్షాకాలంలో నేరుగా నీటిని తాగకుండా వేడి నీరు తీసుకోవాలని, వేడిగా ఉన్న ఆహార పదార్థాలనే భోజనంలో తీసుకోవాలని సూచించారు. వర్షాకాలంలో డయేరియా,ప్లేగు,



డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా తదితర వ్యాదులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసర ప్రంతాలలో నీరునిల్వ లేకుండా, చెత్తా చెదారం లేకుండా చూసుకోవాలని సూచించారు. వారానికి ఒక సారి ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని, ఆశా వర్కర్లు, నర్సులు డ్రై డే యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్పందన తెలిపారు. భోజనం చేసే ముందు హ్యాండ్ వాష్ సరిగా చేసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియ జేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



**ప్రజాపక్షం/దామెర :** రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన మన్నెం బుచ్చిరెడ్డి తన ద్విచక్ర వాహనంపై పసరగొండ క్రాస్ వద్ద రోడ్డు దాటుతున్న క్రమంలో లారీ ఢీకొనడంతో అక్కకడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాపాని రవిందర్ తల్లి పాపాని లలిత కొద్ది రోజుల క్రితం మృతి చెందారు. మంగళవారం రోజుల పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి లలిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగ లలిత చిత్రపటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట వైస్ ఎంపిపి రేవూరి సుధాకర్ రెడ్డి, దామెర మండల అధ్యక్షులు గండు రాము,హోటల్ సదానందం,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ



**ప్రజాపక్షం /కొండాపూర్ :** మండల కేంద్రమైన కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం నాడు పాఠ్య పుస్తకాలు ,స్కూల్ యూనిఫామ్స్‌లను కోండాపూర్ మండల విద్యాధికారి భీమ్ సింగ్ పంఫిణి చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ ఎం ఎలిజబెత్ ,యుపిఎస్ హెచ్ ఎం ఖాజా నవాజుద్దీన్ పిఎస్ఎం శేఖర్ గౌడ్ కొండాపూర్ ఏపీఎం సరతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించి ఉచితంగా అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ఉచిత పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం తదితర సదుపాయాలు ఉచితంగా



అందించడం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ నోడల్ అధికారి కొమురయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, శారోన్, ప్రమోద్‌రెడ్డి, అశోక్‌కుమార్, నీలకంఠం, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, లవన్, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, జ్యోతి, శ్రీలత, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జీవితబీమాతో కుటుంబాలకు అండ

**ప్రజాపక్షం, కమలాపూర్ :** జీవిత భీమాతో కుటుంబాలకు ధీమా ఉంటుందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్, నా బార్డ్ ప్రోగ్రాం కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో, మర్రిపల్లి గూడెం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, బ్యాంకింగ్ సేవల అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్, నా బార్డ్ ప్రోగ్రాం కన్వీనర్ శ్రీనివాస్ హాజరయ్యారు. బ్యాంక్ ఖాతాదారులుగా ఉన్న వంగపల్లి గ్రామానికి చెందిన ఎల్కటి ఎల్లస్వామి అనారోగ్యంతో మూడు నెలల క్రితం మృతి చెందగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమా పథకం సభ్యులుగా నమోదై ఉన్నందున వారి కుటుంబానికి రెండు లక్షల భీమా చెక్కును వారి భార్య రజిత కు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు జీవిత భీమా కలిగి ఉండాలని, 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువతి, యువకులు 60 సంవత్సరాలలోపు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ప్రధాన మంత్రి జీవనజ్యోతి యోజన 436, ప్రధానమంత్రి




సురక్ష భీమా యోజన 20 రూపాయలు భీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని, ఖాతాదారులు అందరూ ఈ భీమా పథకాలలో నమోదై కుటుంబాలకు ధీమాగా ఉండాలని ఆయన కోరారు. ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో డిజిటలైజేషన్, జీవిత భీమా గురించి బ్యాంక్ యొక్క లావాదేవీల గురించి ఫోన్ ద్వారా మొబైల్ బ్యాంకింగ్, బ్యాంక్ సిఎస్‌పి ద్వారా సేవల గురించి తెలుసుకోవచ్చని ఖాతాదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, అసిస్టెంట్ మేనేజర్ అపర్ణ, బ్యాంక్ అధికారి రాము, బ్యాంక్ సిఎస్‌పి గట్టు సుజాత, వంగపల్లి గ్రామ ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రభుత్వానికి భూములెక్కడివి..?

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు) :** షెడ్యూల్ ఏరియా భూములను ఇతరులకు బదలాయించడానికి రెవెన్యూ శాఖకు ఎటువంటి అధికారం లేదని ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి పునరుద్ఘాంటించారు. షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రభుత్వానికి భూములు ఎక్కడవని ఆయన ప్రశ్నించారు. మంగళవారం ఆయన గొండ్వానా సంక్షేమ పరిషత్ చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిభిరానికి చేరుకొని జిఎస్‌పి రాష్ట్ర కార్యదర్శికి పూనెం సాయికి దండ వేసి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కొమరం భీం కాలనీ ఆదివాసీలు చేస్తున్న పోరాటం న్యాయమైందని, రాజ్యాంగ బద్ధమయ్యిందని కూడా పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో ప్రతి సెంట్ భూమి ఆదివాసీలదే అని గుర్తు చేశారు. షెడ్యూల్డ్ ఏరియాలో రెవెన్యూ శాఖ వారి భూములు కానీ, ప్రభుత్వ భూములు కానీ ఉండవని తెలిపారు. మొత్తం భూములను షెడ్యూల్డ్ భూములు అంటారని వివరించారు. కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల భూములు వారికే దక్కేంత వరకు ఆదివాసీ నవ నిర్మాణ సేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కొమరం భీమ్ ఆదివాసీల పైన గిరిజనేతరులు రక్తాలు కారే దాక విచక్షణ రహితంగా దాడులు చేస్తే రెవెన్యూ శాఖ కూడా తామేమి



తక్కువ కాదని ఏకంగా వివాదాలతో కూడిన ఆదివాసీల భూములను గుంజుకున్నారని అన్నారు. షెడ్యూల్డ్ ఏరియాలో భూ బదలాయింపు పెసా చట్టానికి లోబడి చేయాలన్నారు. పెసా గ్రామసభ ఏర్పాటు చేసి 1/3వ వంతు గిరిజనుల మెజారిటీతో గ్రామ పంచాయతీకి బదిలీ చేశారా అని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. తప్పు రెవెన్యూ అధికారులు చేసి శిక్షన ఆదివాసీలకు వేస్తారా అని నిలదీశారు. రెవెన్యూ శాఖ షెడ్యూల్ ఏరియాలో షెడ్యూల్డ్ భూములకు కేవలం కాపలాదారు మాత్రమే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, ఏఎన్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుంజ మహేష్, కొమరం భీం కాలనీ ఆదివాసీలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/నెక్కొండ :** పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు కొమురవెల్లి వెంకటేశ్వర్లు, శ్రీధర్‌లు అన్నారు. మండలంలోని పనికర గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. గ్రామంలో విద్యార్థిని, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చదివిస్తే కలిగి ప్రయోజనాలను వివరించారు. ప్రతి కుటుంబం దగ్గరకు వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి తల్లి దండ్రులకు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయులు ప్రభుత్వ శిక్షణ పొంది ఉన్నారని వారి బోధన సక్రమంగా ఉంటుందని ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు, పాఠశాల దుస్తులు అందిస్తూ అల్పాహారం, మధ్యాహ్న భోజనం కూడా అందిస్తుందని ఇలాంటి అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.

## వయోవృద్ధులు ఆదర్శంగా నిలువాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మారుతున్న కాలానికి అనుగుణంగా పిల్లల బాధ్యతలను గుర్తు చేస్తూ, వయోవృద్దులు ఆదర్శంగా నిలువాలని వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. నర్సంపేట పట్టణంలోని రైతువేదికలో తెలంగాణ రాష్ట్ర సినియర్ సిటిజన్ కన్ఫడరేషన్ ఆధ్వర్యంలో నర్సంపేట వయోవృద్దుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మహిళలు స్థితిగతులు అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య హాజరై మహిళల హక్కులుబాధ్యతలపై మాట్లాడారు. మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, మహిళా పోలీస్ స్టేషన్ విభాగాలను సైతం ఏర్పాటుచేశామన్నారు. రాష్ట్ర స్థాయి మహిళా సదస్సు నర్సంపేటలో నిర్వహించడం చాలా సంతోషమన్నారు. మహిళా సదస్సులు మున్ముందు ఇలానే కొనసాగించాలన్నారు. ఈకార్యక్రమంలో జేడీఏ ఉషాదయల్, జిల్లా సంక్షేమాధికారి హైమావతి, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, చిలువేరు రజనిభారతి, డాక్టర్ శోభ, నల్లా భారతి, గుడిపూడి అరుణ, వసంత, దామెర నర్సయ్య, మల్లారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, లక్ష్మణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఈనెల 23 జరిగే భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ని విజయవంతం చేయాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆరెల్లి కృష్ణ అన్నారు. వరంగల్ శివనగర్‌లోని గోదాంలలో పసుమాటి రాజు అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం గతంలో చేసిన కార్మికుల వ్యతిరేక చట్టాలను, రైతాంగానికి వ్యతిరేకంగా చేసిన చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు, నితిష్ కుమార్‌లు మోదీ చేసిన ప్రజా వ్యతిరేకంగా చేసిన వివిధ చట్టాలను జన బహుళ్యానికి ఉపయోగపడే మెరుగైనా చరయలు గైకొనుటకు కృషి చేస్తారని కోరుకుంటున్నారని, వీరు కూడా మోదీ దారిలోని కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం కౌన్సిల్ కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న అప్పరావు, కార్మిక నాయకులు ఉసిళ్ల రాజయ్య, లదేళ్ల ఎల్లయ్య, కటుకూరి చిన్నస్వామి, లక్ష్మి , వెంకటేష్, రాజు, ఏలియా, అమరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసూళ్ల దందా

## రూ. 500 ఇస్తేనే మెమో
## విద్యార్థుల జీవితాలతో చలగాటం

**ప్రజాపక్షం /గార్ల :** ప్రయివేట్ కార్పోరేట్ కళాశాలలలో ఫీజులు కట్టలేక భారమైన నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలను ఆశ్రయిస్తుంటే,అందులోను కుటుంబ పోషనలో భాగస్వాములైన విద్యార్థులు కోందరు ఎదో ఒక పని చేసుకుంటూ చదువుపైన మక్కువతో దూరవిద్య కోర్సులలో చేరి తమ చదువలను వెల్లదీస్తున్నారు. అలాంటి నిరుపేద విద్యార్థులను సైతం వదలకుండా గార్ల ప్రభుత్వ కళాశాల సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఓపేన్ ఇంటర్‌లో అడ్మిషన్ పోందాలన్నా కమీషన్, పుస్తకాలు పొందాలన్నా కమీషన్, చివరకు విద్యార్థి ఉత్తీర్ణత సాదించి పాస్ మెమో కావాలన్నా వెయ్యి లేదా కనీసం ఐదు వందలైనా ముట్ట చెప్పననిదే మెమోలు చేతికి అందడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం నాడు 2023 లో ఓపేన్ ఇంటర్ లో ఉత్తీర్ణత పోందిన సంతపుడి సాయి అనే విద్యార్థి తన మెమో కోసమని ఇంచార్జిని సంప్రదించగా 500 ఇవ్వ వలసిందిగా డిమాండ్ చేయగా ఎంతగానో ప్రాదేయ పడినపిదప 350 తీసుకుని మెమో ఇచ్చినట్లు సదరు విద్యార్థి వాపోయాడు. అతను ప్రతీ విషయంలో డబ్బులు ఇవ్వనిదే పనిచేయడని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయం పై జూనియర్ కళాశాల ఓపెన్ ఇంటర్ పరీక్షల ఇంచార్జి గోడుగు సోమన్నను వివరణ కోరగా అతను మాట్లాడుతూ మా కళాశాలలో మాత్రమే కాకుండా ఇతర సెంటర్‌లలో కూడా అధిక మోత్తంలో వసూలు చేస్తున్నారు. మాకు సెంటర్ ను నడపడానికి ప్రభుత్వం నుండి నిదులు ఏమి రావట్లేదు కనుక కర్చుల నిమిత్తం విద్యార్థులన నుండే తీసుకుంటున్నామని తెలిపారు. ఇదే విషయం పై కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావును వివరణ కోరగా ఏదో కర్చుల మందం తీసుకుని ఉండవచ్చు ,డిమాండ్ ఏమీ లేదు విద్యార్థులు ఎంత ఇస్తే అంతనే తీసుకుంటాము అని తెలిపారు. డబ్బులు ఇచ్చిన విద్యార్థులను తన వద్దకు పంపితే వారు ఇచ్చిన డబ్బులను తిరిగి ఇప్పిస్తానని సమాదానం ఇచ్చారు. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు భారంగా మారిన అధిక ఫీజులను మాఫీ చేయాలని , అక్రమ సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న సిబ్బంది పై చర్యలు తీసుకోవాలని నిరు పేద విద్యార్థులు కోరుతున్నారు.

## యువకుడి ఆత్మహత్య



**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, జీఆర్పీ కానిస్టేబుల్స్ సుదర్శన్, నరేష్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిడిగొండ, రఘునాథపల్లి రైల్వేస్టేషన్ మధ్యలో దిగువ లైన్‌లో మంచిర్యాల నస్పూర్‌కు చెందిన సుర రవి కుమార్ (31) అనే యువకుడు గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, కుటుంబ సభ్యుల నుండి దరఖాస్తు తీసుకున్న అనంతరం పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు. సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామానికి చెందిన లేతకరి నల్లగొండ అనే మహిళ అనారోగ్యం కారణంగా వైద్య చికిత్స కోసం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబుకు అర్జీ పెట్టుకోగా మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సిఎంఆర్ఎఫ్ కింద రూ.27,000 వేల చెక్కు మంజూరు చేసారు. కాళేశ్వరంలో మంగళవారం స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాధిత మహిళకు సిఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడీ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు హైదర్ మాచర్ల అరుణ్ పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పథకం కింద ప్రవేశం పొందిన విద్యార్థులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద 1, 5వ తరగతిలో ప్రవేశం పొందే షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించడం జరిగిందని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె దయానంద రాణి ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతిలో 34 మంది, 5వ తరగతిలో 25 మంది విద్యార్థులకు ఈ పథకం కింద ప్రవేశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి రాము, సోషల్ వెల్ఫేర రెసిడెన్షియల్ జిల్లా కో ఆర్డినేటర్ ఎ నర్సింహులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒపి సేవలను మరింతగా పెంచాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ఈనెల 20వ తేదీన మొదటి దశ జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుగనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ జాతీయ నులి పురుగల నిర్మూలన కార్యక్రమం, తదితర అంశాలపై జిల్లా అధికారులతో టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అల్బెండజోల్ మాత్ర నులిపురుగుల సంక్రమణను నియంత్రించడంలో సహాయపడుతుందన్నారు. అన్ని కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో 119 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 16 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పీహెచ్‌సీలలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని సూచించారు. అనంతరం జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈవో రాము, డీఐఈవో ఆంజనేయ రాజు, డీడబ్ల్యూవో జయంతి, డీఐఓ డా. మహేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. సుధీర్, ప్రోగ్రాం అధికారులు, డీఈఎంవో ప్రభాకర్, సీహెచ్‌వో జైపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ఏటూరు నాగారం :** ఇసుక క్వారీలో అక్రమ వసూళ్లకు పాల్పడిన అదనంగా లారీల్లో ఇసుక లోడ్ చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ములుగు అదనపు కలెక్టర్ మహేందర్ జి కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఏటూర్ నాగారం లోని మానసపల్లిలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా క్వారీలో ప్రభుత్వ అనుమతుల మేరకు ఇసుక తవ్వుతున్నారా లేక పరిధి దాటి ఇసుకతవి అక్రమంగా తరలిస్తున్నారా అని పరిశీలించారు క్వారీలో నిబంధనలు విరుద్ధంగా ఎక్కువ లోతుగా తవ్వకాలు చేపట్టిన టిఎస్ఎండిసి మరియు కాంట్రాక్టర్లపై చర్యలు తప్పవని అవసరమైతే సీజ్ చేస్తామని అన్నారు. పట్టా భూముల పేరిట కాంట్రాక్టర్లు ఇసుక దోపిడీ చేయడం మీద తెలంగాణ ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉంది అయినప్పటికీ కింది స్థాయిలో మాత్రం ఇసుక అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు రెండు రోజుల క్రితం ములుగు జిల్లా పోలీసులు దాదాపు 50 లారీలను పరిమితికి మించి లోడుతో వెళ్తున్న వాటిని తనిఖీ చేసి అధికలోడు ఉండడంతో సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. అంటే ఇసుక క్వారీల్లో అదనంగా లోడ్ చేసి డబ్బులు తీసుకొని కాంట్రాక్టర్లు జేబులు నింపుకుంటున్నారని విషయం బయటపడింది. మళ్లీ ఒకసారి ఇలా అక్రమాలు బయటపడితే తగిన చర్యలు తీసుకుంటామని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ఆయన వెంట ఏటూర్‌నాగారం తహసిల్దార్ జగదీశ్వర్ టిఎస్ఎండిసి రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## తునికాకు బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలో పెండింగ్లో ఉన్న తునికాక బోనస్ వెంటనే చెల్లించాలని మంగపేట మండలంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్ ముట్టడించిన సిపిఎం నాయకులు దీనిలో భాగంగా ఆఫీస్ ఇంచార్జి ఓం ప్రకాష్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జాగటి చిన్నా మాట్లాడుతూ, మండలంలోని పూరేడుపల్లి, శాంతినగర్, పోచమ్మ గూడెం, శ్రీరామ్ నగర్,దోమడ తదితర గ్రామాలలో తునికాకు సేకరించి దానికి సంబంధించిన 2016 నుంచి 2023 వరకు బోనస్ డబ్బులు విడుదల చేస్తామని రాష్ట్ర సిసిఎఫ్ చెప్పి సంవత్సరన్నర గడుస్తున్నా ఇప్పటివరకు ఖాతాదారుల ఎకౌంట్లో డబ్బులు పడలేదని అన్నారు. ఈ విషయమై స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ షకిల్ పాషాని అడగగా మేము ఖాతాదారుల దగ్గర నుంచి ఆధారాలు సేకరించి డబ్బులు పంపించమని పైకి పంపాము అయినప్పటికీ ఎవరి అకౌంట్లో కూడా డబ్బులు జమ కాలేదని అని అంటున్నారు. మా పై అధికారులకు తెలియజేస్తాము అన్నారు వెంటనే అధికారులు స్పందించి తునికాకు కార్మికుల అకౌంట్లో బోనస్ డబ్బులు చెల్లించాలని పెండింగ్లో ఉన్న డబ్బులు కూడా విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మంగయ్య, సోమయ్య, కొప్పుల మాణిక్యం, జిగట శీను తదితరులు పాల్గొన్నారు.

## సాంబరాజురవికి నివాళులు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు ఏదునూరి నరేష్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాజు రవి ప్రథమ వర్థంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌతికంగా వారు మన మధ్యన లేకున్నా రజక జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, సురారం మాజీ సర్పంచ్ మేడిపల్లి శ్రీనివాస్, చిట్యాల ఐలమ్మ మనుమలు చిట్యాల రామచంద్రం, సంపత్, సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి సోమన్న, నేషనల్ దోభి రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగుల యాదగిరి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మిన్నలాపురం జలేందర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఏదునూరి వీరన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దీకొండ రాజు, కళామండలి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**ప్రజాపక్షం/ గార్ల :** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలని ఎస్ఐ జీనత్ కుమార్ విశ్రాంత పీఈటి రామన్న అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన బాస్కెట్‌బాల్ సమ్మర్ కోచింగ్ ముగింపు ఉత్సవాలలో ముఖ్య అతిదిలుగా పాల్గోని మాట్లాడారు. బాస్కెట్ బాల్ క్రీడలో మెలకులవలు నేర్చుకుని గ్రామ స్థాయి నుండి జాతీయ వరకు ఎదిగి సోంత ఊరుకు కన్న తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువుకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు సూత్రపు జయశంకర్, జాతీయ స్థాయి అథ్లెంటిక్ లో గోల్డమెడల్ సాదించిన సాంభమూర్తి ,అసోసియోషన్ సభ్యుడు తోడేటి రాము ,కత్తుల ప్రశాంత్ ,బూర్ల చంద్రశేఖర్ , రెడ్డిమల్ల ఉమేష్ , శేఖర్ ,ఆశీష్ జైన్ ,అజాస్, అలవాల పవన్ , రిజ్వాన్ ,సిద్దు ,మేగన్ , విద్యార్దులు పాల్గోన్నారు.

## అమర్‌నాథ్ యాత్రికులకు భోజన వసతి కల్పించడం పూర్వజన్మ సుకృతం..

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి :** అత్యంత మహిమానిత్వమైనా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తీర్థయాత్రలో అమర్నాథ్ యాత్ర ఎంతో పవిత్రమైందని అమర్నాథ్ సేవా సమితి అధ్యక్షుడు కొర్తివాడ లక్ష్మ ణ్ అన్నారు.భక్తులకు భోజన వసతి కల్పించడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు.మంగళవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అమర్నాథ్ సేవా సమితి మండలి అమృత్‌సర్ సహకారంతో బాల్తాల్ వద్ద అలిగే భోలే బండారి చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో పంచతరని వద్ద లంగర్లు ఏర్పాటు చేసి భోజన వసతి కల్పిస్తున్నామన్నారు.దీనికి సంబంధించిన సరుకులు ఈ నెల 12న సిద్దిపేట శబరేశ్వర ఆలయం నుండి లారీలు బయలుదేరుతాయని వాటిని మాజీ మంత్రి తన్నీరు హరీస్ రావు జెండా ఊపి ప్రారంభిస్తారని అన్నారు.అదే రోజు ఆలయంలో శివకళ్యాణోత్సవం,వాహన పూజతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి భుక్తులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో నేతి కైలాసం,మధుసుధన్,పరమేశ్వర్,రమేష్,భూపతి పలువురు పాల్గొన్నారు.

# 20న మున్సిపల్ భవనం ప్రారంభోత్సవం

## మంత్రి దామోదర్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** ఈ నెల 20వ తేదిన నిర్వహించ తలపెట్టిన తెల్లాపూర్ మున్సిపల్ పరిపాలన భవనం ప్రారంభోత్సవానికి హాజరు కావాలని కోరుతూ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ్మను పటాన్‌చెరు శాసన సభుయలు గూడెం మహిపాల్ రెడ్డి మున్సిపల్ పాలక వర్గం సభ్యులు ఆహ్వానించారు. హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఎమ్మెల్యే జిఎంఆర్ నేతృత్వంలో మున్సిపల్ పాలకుల సభ్యులు మంత్రి దామోదర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆధునిక వసతులతో విశాల ప్రాంగణంలో పరిపాలనకు



అనుగుణంగా మున్సిపల్ భవనాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీన మున్సిపల్ భవనం ప్రారంభోత్సవంతో గద్దర్ ఆడిటోరియ నిర్మాణ పనులను శంకుస్థాపన కార్యక్రమాలను మంత్రి దామోదర చేతుల మీదుగా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సోమిరెడ్డి, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలమల్లు సేవలు మరువలేనివి



**ప్రజాపక్షం/కొహెడ :** బాలమల్లు చేసిన సేవలు మరువలేనివని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవ్వ వంశీధర్ రెడ్డి అన్నారు.కొహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకులు వేల్పుల బాలమల్లు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని గవ్వ వంశీధర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా గవ్వ వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా పేద ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తి అని వారి మరణం తీవ్ర బాధాకరమని అన్నారు.అనంతరం బాలమల్లు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ కొల్ల రాంరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ గుండ తిరుపతి, బిఆర్ఎస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపగోని సుభాష్, చాడ శ్రీనివాస్ రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, శనిగరం పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వార్షికోత్సవ ఉత్సవాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే సునీత రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ సంగారెడ్డి ప్రధాన రోడ్డులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఆలయ 13వ వార్షికోత్సవ ఉత్సవాలను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయ వార్షికోత్సవాలకు ఎమ్మెల్యే సునీత రెడ్డి మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ వైస్ చైర్మన్ నయిముద్దీన్ నాయకులు సత్యం గౌడ్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఆవుల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, బిజెపి నాయకులు గోడ రాజేందర్, బుక్ చేసి యాదవ్ తదితరులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ ఆలయంలో జమదగ్ని రేణుక ఎల్లమ్మ ల కళ్యాణం కన్నుల పండుగ జరిగింది. అంతేగాక ఆలయ పూజారి మురళీధర్ శర్మ, వేదమంత్రాల మధ్యన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆ అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో నర్సాపూర్ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**ప్రజాపక్షం/దామెర :** మండలంలోని దుర్గంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చిల్ల తిరుపతి కొద్ది రోజుల క్రితం మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం తిరుపతి కుటుంబ సభ్కుయలను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుపతి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సంగెంలో..

మండలంలోని మొండ్రాయి, నార్లవాయి, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇటీవలె వివిధ కారణాలతో మృతిచెందిన దామెరుప్పుల సారయ్య, చల్లా రామక్క, రొట్టె లచ్చమ్మ, బండారి చంద్రకళ కుటుంబ సభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సారంగపాణి, సంగెం సొసైటీ ఛైర్మన్ కుమారస్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు మన్సూర్‌అలీ, కోటితోపాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించిన వారిలో ఉన్నారు.



## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/గజ్వేల్ :** నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ హెచ్చరించారు. మంగళవారం వ్యవసాయ శాఖ మరియు టాస్క్ పోర్స్ అధికారులు సంయుక్తంగా గజ్వేల్ లోని విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కల్తీ విత్తనాలు అమ్మినా, డిమాండ్ ఉన్న విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రాయించినా కఠిన చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు. రైతులకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలి, విధిగా స్టాక్ బోర్డు, ధరల బోర్డు ఉంచాలని సూచించారు. రైతులను మోసం చేయాలని ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు తప్పవని స్పష్టం చేశారు. కల్తీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేస్తామని, గడువు ముగిసిన విత్తనాలు అమ్మినా, లూజ్ విత్తనాలు విక్రయించినా చర్యలు తప్పవని వివరించారు. ఆయన వెంట స్థానిక వ్యసాయ అధికారి నాగరాజు, టాస్క్ పోర్స్ సిబ్బంది సురేందర్, రమేష్ పాల్గొన్నారు.

## ముత్తంగి ఓఆర్ఆర్ సర్వీస్‌రోడ్డులో గుర్తుతెలియని బాలుడి మృతదేహం

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో ముత్తంగి ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు ఇంటర్నేషనల్ స్కూల్ దగ్గర గుర్తు తెలియని బాలుడి మృతదేహం పడి ఉంది. ఆ



బాలుని వయస్సు 8 నుంచి 14 సంవత్సరాలు ఉంటుంది. తెలుపు, రంగులో బాలుడు మెరూన్ కలర్ టీ షర్ట్ బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ వేసుకొని ఉన్నాడు. ఈ బాలుని సమాచారం ఎవరికైనా తెలిపి ఉంటే పటాన్చెరులో పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరుతున్నారు. పటాన్ చెరువు ఎస్ హెచ్ ఓ సమాచారం ఇవ్వవలసిందిగా వీరు కోరుతున్నారు. 8712656724, 8712656725 ఎస్సై రాజేష్ నాయక్ పోలీసు స్టేషన్ నెంబరుల సమాచారాం ఇవగలరు. 7388869996కు తెలపగలరు.

## ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంతోనే గర్భిణీ మృతి

**ప్రజాపక్షం/రామాయంపేట :** రామాయంపేట పట్టణంలోని సాయిక్రిష్ణా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం మూలంగా గర్బిణీతో పాటు శిశువు మృతి చెందినట్లు జిల్లా వైద్యాదికారి డాక్టర్ శ్రీరాం తెలిపారు. గత నెలలో పట్టణానికి చెందిన ఎస్తారా అనే గర్బిణీ ప్రసవం కోసం సాయిక్రిష్ణా నర్సింగ్ హోం రాగా డాక్టర్లు ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకుండా ఆపరేషన్ చేశారని



దీంతో గర్బిణీతో పాటు శిశువు మృతి చెందిందన్నారు. బాదితుల పిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆసుపత్రిని సందర్శించి రికార్డులు పరిశీలించడం జరిగిందన్నారు. ల్యాబ్‌లో కూడ అర్హత లేని టెక్నిషియన్ ఉండడంతో రిపోర్టులో తప్పుగా ఇవ్వడం జరిగిందన్నారు. తాము విచారణలో తేలిన విషయాలు కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. ఎలాంటి చర్యలైనా జిల్లా కలెక్టర్ తీసుకుంటారని తెలిపారు. విచారణ అధికారులు గైనకాలజిస్టు డాక్టర్ శివదయాల్, డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ అనిల, డాక్టర్ మాదురి, డాక్టర్ నవీన్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ హరిప్రియలు పాల్గొన్నారు.

**న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..బాదిత కుటుంబీకులు**

తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని మృతురాలి కుటుంబ సభ్యులు అన్నారు. సాయిక్రిష్ణా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం మూలంగా నిండు ప్రాణం బలైందన్నారు. జిల్లా వైద్యాదికారులు పూర్తి స్థాయి విచారణ చేసి ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## బడిబాటను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం రోజున జెడ్‌పిహెచ్‌ఎస్ ప్రైమరీ హరిజనవాడ ప్రైమరీ పాఠశాలలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామంలోని వీధివీధిన గ్రామం మొత్తం కలియ తిరుగుతూ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిడు పిల్లలను బడిలో చేర్పించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని గ్రామంలో 4 నుండి15 సం,పిల్లలు ఖాళీగా ఉండకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు ఉచిత విద్య ఉచిత పాఠ్యపుస్తకాలు మధ్యాహ్న భోజనం రెండు జతల డ్రెస్సులు నాణ్యమైన విద్య క్వాలిఫైడ్ టీచర్లతో మంచి విద్యను అభ్యసిస్తున్నారని పిల్లల అభివృద్ధికి తోడ్పడుతున్నారని వారు తెలిపారు.

## బడిబాటలో భాగంగా బడినిద్ర

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని చల్మేడ గ్రామంలో నిన్న రాత్రి గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో రాజిరెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బడిని నిద్ర కార్యక్రమాన్ని చేపట్టారు. పల్లెనిద్ర నిర్వహించి ఉదయం 6 గంటల నుండి గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రతి విద్యార్థి పాఠశాలలో చేరాలని ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పుస్తకాలు యూనిఫారాలు అన్ని వసతులు కల్పిస్తూ చక్కటి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని గ్రామ ప్రజలందరికీ ప్రభుత్వ పాఠశాలల వల్ల ఉపయోగం గూర్చి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరి శ్రీనివాస్ గ్రామ ఎంపీటీసీ బాల్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ చెప్పేట నరసింహా రెడ్డి, గ్రామ కార్యదర్శి నరసింహ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మున్సిపల్ కమిషనర్‌ను అవమానపరచడం సరైనది కాదు

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** సిద్దిపేట బిఆర్ఎస్ కౌన్సిలర్లు,చైర్‌పర్సన్‌లు ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలోనే ఉన్నారని వారు తీరుమార్చుకోవాలని టిపిసిసి మెంబర్ దరిపల్లి చంద్రం అన్నారు. మంగళవారం యన మాట్లాడుతూ సోమవారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణిని చుట్టుముట్టి అవమానపరచడం సరైనది కాదని అన్నారు. సమావేశంలో చైర్‌పర్సన్,వైస్ చైర్మన్‌లతోపాటు వేదిక పైన కూర్చోవాలి,కానీ వేదికపైన వేయవలసిన కుర్చీని వేదిక ముందు కుర్చీవేసి మహిళ అని చూడకుండా అవమానిస్తారా అంటూ దరిపల్లి చంద్రం ప్రశ్నించారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు వెంటనే మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన వారి తీరు మారడం లేదు,ఇంకా అధికార భ్రమలోనే ఉన్నారని ఎద్దేవా చేశారు.క్యాంపు కార్యాలయంలో ఉన్న కెసిఆర్,హరీశ్‌రావుల ఫోటోలను వెంటనే తొలగించాలని లేని ఎడల మేమే తొలగిస్తామని హెచ్చరించారు.బిఆర్ఎస్ నాయకుల అక్రమాలు,భూకబ్జాలు బయటపడుతున్న తీరు మారట్లేదని అన్నారు. సిద్దిపేటలో బిఆర్ఎస్ నాయకుల ఆటలు సాగవని దరిపల్లి చంద్రం హెచ్చరించారు.

# మెడికల్ కాలేజీ పోస్టుల రిక్రూట్‌మెంట్‌లో అయోమయం

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** మెడికల్ కాలేజీలో భర్తీ చేయాల్సిన పోస్టుల రిక్రూట్‌మెంట్ వ్యవహారంలో అయోమయం నెలకొంది. ములుగు జిల్లా కలెక్టర్ నూతన మెడికల్ కాలేజీలో లేబర్ సిస్టర్ డాటా ఎంట్రీ ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నోటిఫికేషన్ వెలువరించారు. ఎన్నికల కోడ్ నిబంధనలతో ఇన్ని రోజులు రిక్రూట్‌మెంట్ నిలిచిపోగా కోడ్ ఎత్తివేయడంతో నిరుద్యోగుల ఆశలన్ని మెడికల్ కాలేజి పోస్టుల భర్తి పైన నిలిచాయి. మొత్తం 32 పోస్టులకు గాను సుమారు 3వేల పైచిలుకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అయితే ములుగు జిల్లా నిబంధనల ఆధారంగా పోస్టులను భర్తి చేస్తారని అనుకుంటే ఆల్రెడీ పోస్టుల జాబితా రెడీ అయ్యిందని ప్రచారం జరుగుతుంది. పోస్టుల భర్తీకి త్రీ మెన్ కమిటీ వేసి అధికారులు ఆ రిక్రూట్‌మెంట్ కొనసాగుతుందని భావన దరఖాస్తుదారుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్న నేపథ్యంలో తక్కువ పోస్టులకు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకోవడంతో ఏ నిబంధనల మేరకు ఖాళీలను భర్తీ చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. జిల్లా ఉన్నతాధికారులు మాత్రం పారదర్శకంగానే మెడికల్ కాలేజీ ఔట్‌సోర్సింగ్ పోస్టులను భర్తీ చేస్తామని చెబుతుండగా అధికార పార్టీ ఒత్తిళ్ల మేరకు ఇప్పటికే పేర్లతో జాబితా రెడీ అయ్యిందని ప్రచార జరుగుతుంది.

**కోటా వర్తింపజేయాలని డిమాండ్....**

ములుగు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమకు మెడికల్ కాలేజీ పోస్టుల్లో కోటా వర్తింపజేసి ముందుగా తమను రిక్రూట్‌మెంట్ చేసిన తర్వాత మిగిలిన పోస్టులను ఇతరులకు కేటాయించాలని డిమాండ్ చేసినట్లు చేసినట్లు తెలుస్తోంది. గతంలో గత ప్రభుత్వ మంత్రులు, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు, గత ఎంఎల్‌ఏ తమకు స్పష్టమైన హామీ ఇచ్చారని, ఆ మేరకు ఉన్న పోస్టుల్లో ప్రస్తుతం ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికే సదరు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా కలెక్టర్ రాష్ట్ర మంత్రి సీతక్కను కలిసినట్లు సమాచారం. అయితే మెడికల్ కాలేజీ పోస్టుల భర్తీలో మాత్రం ఏరియా ఆసుపత్రి ఉద్యోగులకు కోటాను అమలు చేయకుండానే జాబితాను రెడీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై ఉద్యోగులు ఉన్నతాధికారులకు విన్నవించుకోవడంతో పాటు కోర్టును సైతం ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. మొత్తంగా ములుగులో నూతనంగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల నోటిఫికేషన్ వ్యవహారం తీవ్ర గందరగోళాన్ని రేకెత్తిస్తుంది. అధికార పార్టీ ఒత్తిళ్లు, ఉన్నతాధికారుల సూచనలతో ఏమి చేయలేని పరిస్థితిల్లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఉన్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా ములుగులో మెడికల్ కాలేజీ పోస్టుల భర్తీ విషయం హాట్ టాపిక్‌గా మారింది. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పారదర్శకంగా జరపాలని, అందులో ప్రభుత్వ ఆసుపత్రి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కోటా వర్తింపజేయాలని సర్వత్ర డిమాండ్ వినిపిస్తుంది.

## వెంకటాపూర్‌లో బడిబాట




**ప్రజాపక్షం/కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి పురావీధుల గుండా ర్యాలీ నిర్వహించి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో అందుతున్న సేవలను వివరించారు ఐదు సంవత్సరాలు పైబడిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, పంచాయతీ సెక్రెటరీ రాజేందర్, వివో ఏ యశోద, ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు విస్రృత అవగాహన కల్పించాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపితో కలిసి వ్యవసాయ రంగంలో రైతు నేస్తం కార్యక్రమంపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ములుగు జిల్లా రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా వ్యవసాయాధికారి విజయ్ చంద్రతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విస్తరణ కార్యకలాపాలు బలోపేతం చేయడం కోసం, రైతులతో నూతన సాంకేతిక పరిజ్ఞానంపై విస్రృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో రెండు రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ హాళ్ళను ప్రారంభించామని ప్రతి మంగళవారం రైతు వేదికలో రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో పంటల మార్పిడి, పంటలకు వచ్చే చీడలు, సేంద్రియ వ్యవసాయం తదితర అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు



చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు, ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్ళడం కొరకు ప్రతి మంగళవారం వ్యవసాయ అధికారులు రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికలలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి సాంకేతికతను అనుసంధానం చేస్తూ రైతు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన విధానాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏవో సంతోష్, వ్యవసాయ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ గార్ల :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ప్రయివేటు ఉపాధ్యాయుడు మల్లికంటి నర్సయ్య కుంటంబానికి గంగావత్ రామ్ సింగ్ నాయక్ ,ఎస్ కే.బాబా , పాఠశాల యాజమాన్యం, తోటి ఉపాధ్యాయుల ఆద్వర్యంలో 50 వేల రూపాల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండల కేంద్రంలోని ప్రయివేటు పాఠశాల విశ్వ శాంతి విద్యాలయంలో ఉపాధ్యాయునిగా విదులు నిర్వహిస్తూ హటాత్తుగా గుండె పోటుతో మృతి చెందిన పాత పోచారం గ్రామానికి చెందిన మల్లికంటి నర్సయ్య భార్య మమతకు పాఠశాలలో సోమవారం నాడు పాఠశాల కరస్పాండెట్ వడ్లమూడి దుర్గాప్రసాద్ బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రదానోపాద్యాయుడు పసుపులేటి రమేష్ .లతో కలిసి ఇన్‌కమ్ టాక్స్ విశ్రాంత ఉద్యోగి గంగావత్ రాంమ్ సింగ్ నాయక్ ,చేతుల మీదుగా ఆర్థిక సహాయాని అందించారు. కార్యక్రమంలో నర్సయ్య కుటంబ సభ్యులు , పాఠశాల సిబ్బంది పాల్గోన్నారు.

## ఐటిఐ ట్రేడ్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** ఆగస్టు 20242025 విద్యాసంవత్సరమునకు లభ్యమగు ట్రేడ్‌లకు ప్రభుత్వ ఐటిఐ లలో ఎలక్ట్రీషియన్ , పిట్టర్ ట్నార్ , మిషినిస్టు ,మెకానిక్ ,మోటర్ వెహికల్ ,వైర్ మెన్ ,డ్రాప్ మెన్ ,సివిల్ ఎలక్ట్రానిక్ ,మెకానిక్ ,కోఆ స్టేవ్ గ్రాఫి డిజైన్ టెక్నాలజీ వెల్డర్ మెకానిక్ డిజిల్ ట్రేడ్ లలో ప్రవేశం పొందగోరు అభ్యర్థిని అభ్యర్థులు వివిధ ట్రేడ్ లలో ప్రవేశం కోరుటకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు http//ititelangana. gov. in ని సందర్శించి వెబ్ ఆప్షన్స్ నమోదు చేసుకోవాల్సిందిగా కోరుచున్నారు. 10 వ తరగతి ,8వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థిని అభ్యర్థులు అందరూ ఐటిఐ కోర్సులలో ప్రవేశానిక దరఖాస్తు చేసుకోవడానికి తేది 01 08 2024 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులు ఆపై ఏ వయసు వారైనా దరఖాస్తునకు అర్హులేనని వీరు తెలిపారు. ఆడ్మిషన్ ప్రయోజనాల కోసం ట్రైనీలు తప్పని సరిగా ప్రత్యేకైమైన మొబైల్ నెంబర్ ఈ మెయిల్ ఐడి ఆదార్ కార్డు చిరునామాను కలిగి ఉండాలని ప్రతి ట్రైనీ వారి రిజిష్టర్ మొబైల్ నెంబర్‌కు లింక్ చేయబడిన వినియోగదారు ఖాతాను సేకరిస్తారు. నమోదిత మొబైల్ నెంబర్ ఈ మెయిల్ చిరునామా కోర్స్ వ్యవధిలో ఏ విధముగాను సవరణలు అనుమతించబడవు. ట్రైనీ వెరిఫికేషణ్ కోసం ట్రైనీలు రిజిస్టర్ మొబైల్ నంబర్ ను మాత్రమే ఉపయోగించాలని వేరొక మొబైల్ నెంబర్ ని ఉపయోగంచడం వల్ల ఐటిఐ విద్యార్థిని ఆడ్మిషన్ తిరస్కరణ గురికి దారితీస్తుందని ekyc కోసం ఇతరుల ఆదార్ నంబర్లను ఉపయోగిచకూడదు ముందుగా తమ ఓరిజన్ సర్టిపికెట్లను స్కాన్ చేసి వాటిని పైన చూపించన వెబ్ సైట్‌లో అప్లోడ్ చేసుకోవాలసి ఉంటుందని ఆసక్తి అర్హత గల విద్యార్థిని విద్యార్థు వెబ్ సైట్ నందు తమరు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కె. రాజేశ్వర్‌రావు ప్రిన్సిపల్ కన్వీనర్ ఐటిఐ సంగారెడి వారు తెలిపారు.

## టిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** నూతన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి ఉద్యోగస్తులందరూ కృషి చేస్తున్నారని టిఎన్‌జిఒ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్,కార్యదర్శి కోమండ్ల విక్రంరెడ్డిలు అన్నారు. మంగళవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం టిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా పరిష్కారం



అయ్యే విధంగా టిఎన్‌జిఒ సంఘం ఎప్పుడు ముందుంటుందని గత 75 సంవత్సరాల నుండి సంఘం పని చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాధ్యక్షుడు నిమ్మ సురేందర్‌రెడ్డి,కోశాధికారి అశ్వక్ అహ్మద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తాలూకా అధ్యక్ష,కార్యదర్శులు,ఫోరం అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గోన్నారు.

## ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



**ప్రజాపక్షం/కొల్చారం :** తెలంగాణ రాష్ట్రంలో ఆశాలకు ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.నర్సమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కొల్చారం లో అశాడే సందర్భంగా ఎం.హెచ్.పి మోహన్ గారికి సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతాల్లో గత 33 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రభు ఎగ్జామ్స్ నిర్వహి వ్యతిరేకంగా ఆశాలు రాష్ట్రవ్యాప్త ఆందోళన పోరాటాలు చేసిన ఫ శాఖ మంత్రి హ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం 18 వేల రూపాయలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అన్నారు. ప్రతి నెల గతంలో మాదిరి రెండవ తేదీనే వేతనాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న సర్వేల డబ్బులు వెంటనే చెల్లించాలని అన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యకమంలో లక్ష్మి, గీత, సబిత, సంసీల, నాగమణి, చంద్రకళ, నషమ్మ, రమ్య, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక క్వారీల తనిఖీ



**ప్రజాపక్షం/మంగపేట :** ములుగు జిల్లా మంగపేట మండలంలో జి.మహేందర్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ఇసుక క్వారీలు పోదుమూరు (పట్టా) చుంచుపల్లి సొసైటీ క్వారీలు 3.4.5 రాజుపేట సొసైటీ కత్తిగూడెం పట్టా మరియు సొసైటీ క్వారిలను ఆకస్మికంగా తనిఖీలు చేసి వివరాలు తెలుసుకున్నారు. ఇసుక రీచ్ యజమానులు అనుమతులు ఒక చోట అయితే మరోచోట అక్రమంగా ఇసుక తోడేస్తున్నారు అని ఇసుక రీచ్ యాజమాన్యం పై మండిపడ్డారు. వీరి వెంట మండల తహసీల్దార్ బైరి వీరాస్వామి టిఎస్ఎం డిసి పిఓ తారక్ నాద్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్డి కార్పోరేషన్ చైర్మన్‌గా వెంకటేశ్వర్‌రెడ్డిని నియమించాలి

**ప్రజాపక్షం/బెజ్జంకి :** రెడ్డి కార్పోరేషన్ చైర్మెన్‌గా బద్దూరి వెంకటేశ్వర్ రెడ్డిని నియమించాని కోరుతూ ౦తనకు మద్దతుగా మండలంలోని రెడ్డి సంఘం నాయకులు మంగళవారం తీర్మాణాన్ని చేసినట్లు రెడ్డి సంఘం నాయకులు తెలిపారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ రాష్ట్రంలోని రెడ్డి సంఘాలను ఏకతాటిపై తీసుకొచిన వ్యక్తి వెంటేశ్వర్ రెడ్డి అని తనకు రెడ్డి కార్పోరేషన్ చైర్మెన్ పదవి ఇస్తే అటు రెడ్డిలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి మరింత సేవ చేసే అవకాశం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా రెడ్డి జేఏసి ఉపాధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మండల రెడ్డి జేఏసి యువత అధ్యక్షులు మిట్టపల్లి చెన్నారెడ్డి,జిల్లా రెడ్డి జేఏసి సీనియర్ నాయకులు పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,ఒంటెల సంపత్ రెడ్డి,జంగిటి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.